# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

మంగళవారం TUESDAY 27.8.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 ॥ సంచిక (Issue): 83 ॥ వెల (Price) రూ.6.50

మంగళవారం, సూర్యోదయం: 6-01, సూర్యాస్తమయం: 6-33. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం వర్ష రుతువు శ్రావణ మాసం కృష్ణ పక్షంతిథి: నవమి రాత్రి 1-34 వరకు. నక్షత్రం: రోహిణి పగలు 3-37 వరకు. వర్జ్యం: ఉదయం 7-44 నుంచి ఉదయం 9-19 వరకు. పునర్ వర్జ్యం: రాత్రి 9-18 నుంచి రాత్రి 10-55 వరకు. రాహుకాలం: పగలు 3-24 నుంచి సాయంత్రం 4-58 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-32 నుంచి ఉదయం 9-22 వరకు, పునర్ దుర్ముహూర్తం: రాత్రి 11-08 నుంచి రాత్రి 11-54 వరకు. అమృతకాలం: పగలు 12-28 నుంచి పగలు 2-03 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




మూడో ప్రపంచ యుద్ధం దిశగా వెళ్తున్నాం: ట్రంప్ > 7

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

# సామాన్యుడి బతుకును కూల్చిన బుల్డోజర్







హైదరాబాద్‌లో కూల్చివేతలు కొనసాగుతున్నాయి. శేరిలింగంపల్లి మండల పరిధిలోని రాయదుర్గంలో సోమవారం జీహెచ్ ఎంసీ, రెవెన్యూ, లిడ్‌క్యాప్, టీఎస్ఐఐసీ అధికారులు భారీ పోలీసు బందోబస్తు నడుమ మూడు నివాసాలు, ఐదు నిర్మాణాలు కూల్చివేశారు. తాత ముత్తాతల నుంచి నివాసముంటున్న పేదల ఇండ్లను సైతం బుల్డోజర్లతో కూల్చేశారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఉదయం ఏడుగంటలకే పోలీసు బలగాలతో వచ్చిన అధికారులు ఇండ్లను కూలగొట్టడంతో ఆయా కుటుంబాలు రోడ్డున పడ్డాయి. ఇవి హైడ్రా కూల్చివేతలు కానప్పటికీ ఇలా అకస్మాత్తుగా వచ్చి ఇండ్లను కూల్చేయడంతో రోడ్డున పడ్డ కుటుంబాల వేదన చెప్పనలవి కాకుండా ఉన్నది. అధికారులు కూల్చివేతలు చేపట్టిన స్థలంపై కోర్టు స్టే ఉన్నది. అయినా అదేమీ పట్టని అధికారులు బాధితుల ఆక్రందనల మధ్యే ఇండ్లను కూల్చేశారు.

## అధికారులు రాక్షసుల్లా ప్రవర్తిస్తున్నరు

మా ముత్తాతలు హైదరాబాద్ టెన్నరీస్ సంస్థను స్థాపించినప్పటికే 37.08 ఎకరాల భూమి ఉన్నది. కానీ అధికారులు స్థలమంతా లిడ్‌క్యాప్‌దంటూ తప్పడు ఆరోపణలు చేస్తున్నరు. మా భూములను అన్యాయంగా, దౌర్జన్యంగా లాక్కునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇంట్లో పిల్లలు, పెద్ద వయస్సు వారున్నారన్న కనీస జ్ఞానం లేకుండా ఉదయం 7 గంటలకే వచ్చి ఇండ్లు కూల్చివేశారు. రోడ్డుపై పడిగాపులు కాస్తున్నం. ప్రజాపాలనలో అధికారులు రాక్షసుల్లా ప్రవర్తిస్తున్నరు.

*- నసీర్ అలీఖాన్, బాధితుడు*

# హైడర్..బాద్!

### సిటీ జనంలో ఎఫ్‌టీఎల్ టెన్షన్

- కంటోన్మెంట్ బోర్డు వద్ద ప్రజల బారులు
- మా భూములు ఎఫ్‌టీఎల్‌లో ఉన్నాయా?
- మా అపార్ట్‌మెంట్ భద్రమేనా? అంటూ ఆరా
- లక్షలు పెట్టి కొంటే కునుకులేదని ఆవేదన

హైదరాబాద్/ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, ఆగస్టు 26 (నమస్తే తెలంగాణ): 'సార్.. మా అపార్ట్‌మెంట్ ఎఫ్‌టీఎల్ పరిధిలోకి వస్తుందా? బఫర్‌జోన్‌లోకి వస్తుందా? చూసి చెప్పండి..' ఇవీ.. పలు కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణ చేస్తున్న సామాన్యులు అధికారులను అడుగుతున్న ప్రశ్నలు. కొన్నిరోజులుగా హైదరాబాద్ నగరంలో హైడ్రా కొనసాగిస్తున్న కూల్చివేతలు.. చెరువుల సమీపంలోని అపార్ట్‌మెంట్లలో ఫ్లాట్స్ కొనుగోలు చేసినవారి గుండెల్లో దడపుట్టిస్తున్నాయి. దీంతో వారు సంబంధిత కార్యాలయాలకు వెళ్లి తమ అపార్ట్‌మెంట్ల పరిస్థితి ఏమిటని ఆరా తీస్తున్నారు. సోమవారం సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో వీటికి సంబంధించిన సందేహాలే ఎక్కువగా రావడం గమనార్హం. ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీల ప్రతినిధులు కూడా వచ్చి తాము నిర్మించిన అపార్టుమెంట్లపై ఆరా తీయడం కనిపించింది. ఇదే విధంగా జీహెచ్ఎంసీ, > 2వ పేజీలో



## నన్ను కాల్చండి.. కానీ కాలేజీని కూల్చొద్దు

- విద్యాభివృద్ధి కృషికి అడ్డుపడకండి
- కూల్చితే కుతుబ్ మినార్ కంటే ఎత్తయిన భవనాలు నిర్మిస్తా
- హైడ్రాపై ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ సంచలన వ్యాఖ్యలు > 2

## మరి మంత్రి సౌధం మీదికి సాగలేదేమి?





'ప్రభుత్వ భాగస్వాములకూ ఫాంహౌస్‌లు ఉన్నాయి. నాపై ఎన్నో ఒత్తిళ్లు ఉన్నా ఎవర్నీ వదలను. మిత్రుల ఫాంహౌస్‌లు ఉన్నా తొలగించేందుకే హైడ్రాను ఏర్పాటు చేశా'.. ఈ నెల 25న సీఎం రేవంత్ రెడ్డి మాట ఇది.

'కొత్త టేపులు తెచ్చి కొలుచుకోండి. నా ఫాంహౌస్ ఎఫ్‌టీఎల్‌లోనో, బఫర్ జోన్‌లోనో ఉంటే కూల్చుకోండి. ఒక్క ఇటుక పెళ్ల ఉన్నా వెంటనే పడగొట్టండి. దిస్ ఈజ్ మై చాలెంజ్. ఈ వేదికపై నుంచి హైడ్రా అధికారి రంగనాథ్‌ను కూడా ఆదేశిస్తున్నా'.. ఈ నెల 24న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చాలెంజ్ ఇది.

**ఎవర్నీ వదిలేదని రేవంత్‌రెడ్డి అన్నా.. తన ఇల్లు బఫర్ జోన్లో ఉంటే కూల్చేయండి అంటూ ఆయన మంత్రివర్గ సహచరుడు పొంగులేటి ఆదేశించినా.. హైడ్రా అటువైపే పోలె. కానీ, ఏ నోటీసు ఇవ్వకుండానే సామాన్యుడి ఇంటి మీదికి మాత్రం బుల్డోజర్ వచ్చింది. 40 ఏండ్లుగా ఉంటున్న పెంకుటిల్లును మాత్రం కూలగొట్టింది.**

ఏది ఎఫ్‌టీఎల్, ఏదీ బఫర్? ఏది ప్రొహిబిటెడ్ జోన్, ఏది రిస్ట్రిక్టెడ్ జోన్? కొలతలు వేసింది ఎవరు? హద్దురాళ్లు ఎక్కడున్నాయి? ఇవేవీ తెలియకున్నా కొందరి ఇండ్లు కూలుతున్నాయి. కొందరి ఇండ్లు నిలుస్తున్నాయి. నా ఇల్లు ఎఫ్‌టీఎల్‌లోనో, బఫర్‌లోనో ఉంటే కూల్చుకోండి అంటూ సవాల్ విసిరిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి.. ఎఫ్‌టీఎల్‌కు అర కిలోమీటర్ దాకా నిర్మాణాలకు నిషిద్ధ ప్రాంతమే! అంటూ నమస్తే తెలంగాణ బయటపెట్టిన మెమోపై మాత్రం నోరువిప్పలేదు. నదిపై నిర్మించిన జలాశయాల వద్ద నిర్మాణ అనుమతులకు సంబంధించి 2012లో ప్రభుత్వం తెచ్చిన 168 జీవోనూ 'నమస్తే తెలంగాణ' వెలుగులోకి తెచ్చింది. దీనిపైనా సీఎం సహా మంత్రులెవరూ కిమ్మనలేదు. మరి 500 మీటర్లలోపు నిర్మాణాలు సక్రమమా? అక్రమమా? ఆ ఇండ్లు బఫర్ జోన్‌లో ఉన్నట్టా? లేనట్టా? ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నట్టా? లేనట్టా? నిర్మాణాలు సక్రమమైతే సర్వే చేసి నిర్ధారించి, బహిరంగ ప్రకటన చేయొచ్చుగా? అక్రమమైతే హైడ్రా రంగంలోకి దిగదెందుకు? హైడ్రా తన పరిధి దాటి కూడా గండిపేట జలాశయం ఎఫ్‌టీఎల్‌లో నిర్మాణాలు అక్రమమంటూ కొన్నింటిని కూల్చివేసింది. మరి మిగతా వాటిని ఎందుకు వదిలిపెట్టినట్టు? ముఖ్యంగా నిబంధనల ప్రకారం తన నిర్మాణాలు లేనట్టయితే కూల్చుకోండి అని మంత్రి పొంగులేటి ఆఫర్ ఇచ్చినా హైడ్రా రంగంలోకి దిగేందుకు ఏ శక్తి అడ్డుకుంటున్నది?

# డబ్బుల డైవర్షన్?

### మహారాష్ట్ర ఎన్నికల కోసమేనా!

- ఢిల్లీ టార్గెట్ కోసమే.. నిర్మాణాలను టార్గెట్ చేశారా?
- ఆర్థికం, ఆధిపత్యం.. స్వామికార్యం, స్వకార్యం!
- ఓ ముఖ్యనేత వ్యూహం.. ఒకే దెబ్బకు అనేక పిట్టలు!

హైదరాబాద్, ఆగస్టు 26 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ నాయకత్వం ఎందుకు కూల్చివేతల పర్వానికి తెరలేపింది? ఎందుకంత రిస్క్ తీసుకుంటున్నది? డైవర్షన్ టాక్టిక్స్‌లో భాగంగానే కాంగ్రెస్ ముఖ్యులు ఈ కూల్చివేతలను మొదలుపెట్టినట్టు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతున్నది. ప్రధానంగా రెండు రకాల డైవర్షన్ల గురించి వారు అనుమానం వ్యక్తంచేస్తున్నారు. ఒకటి.. రాష్ట్రంలో కొంతకాలంగా ప్రజాపరిపాలన స్తంభించిందంటూ, గ్రాఫ్ పడిపోతున్నదంటూ వార్తలు వెలువడ్డాయి. దానికి బలాన్ని చేకూరుస్తూ నిరుద్యోగుల ఆందోళన, రుణమాఫీ గొడవ.. రోజూ ఏదో ఒక వర్గం రోడ్డుమీదికి వస్తున్నది. నిరసనలు నిత్యకృత్యమైన ఈ దశలో ప్రజల దృష్టిని మళ్లించేందుకే కాంగ్రెస్ నాయకత్వం కూల్చివేతల ఎత్తుగడను ఎంచుకున్నారనేది రాజకీయ వర్గాలు చెప్తున్నమాట. ఇది కేవలం ప్రజల దృష్టిమళ్లించేందుకే కాదని, దీని వెనుక మరో డైవర్షన్ కూడా ఉన్నదని > 2వ పేజీలో





## పట్టా భూముల్లోని ఇండ్లను కూల్చేస్తారా?

- విస్మయాన్ని వ్యక్తం చేసిన హైకోర్టు > 2
- అధికారుల సమన్వయలోపంపై గుస్సా

## పేటీఎం బాస్‌కు సెబీ షోకాజ్ నోటీసు > 8

## సీఎంఆర్‌ఎఫ్‌పై సీఐడీ

- నకిలీ బిల్లులతో ప్రైవేట్ దవాఖానల భారీ స్కామ్
- 28 ప్రైవేట్ దవాఖానలపై చర్యలకు సీఐడీ సిద్ధం > 10

# ఇంటికి ఇద్దరికి విష జ్వరం



ములుగు ప్రభుత్వ దవాఖానలో ఒకే బెడ్‌పై ఇద్దరు రోగులు

**రాష్ట్రంలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి** > 3

డెంగ్యూతో ప్రజలు చనిపోతున్నారు.. నిజాల్ని దాచిపెడ్తున్నసర్కారు: కేటీఆర్

- రాష్ట్రంలో విజృంభిస్తున్న డెంగ్యూ జ్వరాలు
- ప్రభుత్వ, ప్రైవేట్ దవాఖానలు కిటకిట
- సర్కారు దవాఖానల్లో మందుల కొరత
- 600 కోట్ల మందుల బిల్లులు పెండింగ్?
- కేసులపై డీపీహెచ్‌వో తప్పుడు లెక్కలు
- డెంగ్యూ మరణాల్లేవు : వైద్యారోగ్యశాఖ

హైదరాబాద్, ఆగస్టు 26 (నమస్తే తెలంగాణ): జ్వరాలతో తెలంగాణ అల్లాడుతున్నది. ప్రభుత్వం ముందుచూపు లేకపోవడం.. వైద్య, ఆరోగ్య శాఖకు 'మందుల'చూపు లేకపోవడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. డెంగ్యూ, మలేరియా, చికున్ గున్యా, ఇతర విష జ్వరాల విజృంభణతో ప్రభుత్వ, ప్రైవేట్ దవాఖానలు నిండిపోయాయి. ప్రభుత్వ దవాఖానల్లో ఒకే మంచంపై ఇద్దరు, ముగ్గురు రోగులకు చికిత్స > 3వ పేజీలో

# ప్రభుత్వంపై పోరుకు గురుకుల జేఏసీ

### 11 సంఘాలు కలిసి ఏర్పాటు

- బదిలీలు, పదోన్నతుల్లో అక్రమాలను సవరించాలి
- సస్పెండ్ చేసిన టీచర్‌ను విధుల్లోకి తీసుకోవాలి > 6
- తక్షణమే సమస్యలు పరిష్కరించాలని అల్టిమేటం

## గురుకులం కన్నా జైలు నయం!

- కారాగారాల టైంటేబుల్ కన్నా దారుణంగా పనివేళలు
- ఉదయం నుంచి రాత్రి వరకు 16 గంటల షెడ్యూల్ > 6
- తరగతుల్లోనే విద్యార్థుల నిద్ర.. బుర్రకెక్కని పాఠాలు
- కరువైన వ్యక్తిగత సమయం.. తీవ్ర మానసిక ఒత్తిడి



# తేలుకుట్టిన దొంగలు

### ముఠా మోసాలు... నేతల వేషాలు

### పోలీసు వర్గాల్లో ఆసక్తికర చర్చ

*హైదరాబాద్ సిటీబ్యూరో, ఆగస్టు 26 (నమస్తే తెలంగాణ): 'కేసు మా వాడి మీద కూడా పెట్టండి' అని ఒకరు ఒత్తిడి తెస్తే, 'ముందు ఆయన సంగతి తేల్చాకే నా దాకా రండి' అని ఇంకొకరు ఒత్తిడి చేస్తారు. ఇద్దరూ అధికార పార్టీ ముఖ్యులే! దీంతో ఏం చేయాలో తెలియక పోలీసు ఉన్నతాధికారులు తలలు పట్టుకున్నారు. అధికార పార్టీ ముఖ్య నేతల మధ్య విభేదాలు ఇప్పుడు సిటీ పోలీసు ఉన్నతాధికారవర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. దాదాపు వారం రోజుల క్రితం మల్కాజిగిరి ప్రాంతంలో జరిగిన సంఘటనే దీనికి కారణం. విశ్వసనీయవర్గాలు వెల్లడించిన సమాచారం ప్రకారం... మల్కాజిగిరి-ఘట్‌కేసర్ ప్రాంతాల్లో, ఒక వ్యక్తి ఒక ముఠాను ఏర్పాటు చేసుకుని, ప్రజలను మోసగిస్తున్నట్టు వారం పది రోజుల క్రితం ఎస్‌వోటీ పోలీసుల దృష్టికి వచ్చింది. వారు ఆ ముఠాపై నిఘా వేసి ఉంచారు. ఫుడ్ కార్పొరేషన్‌లో ఉద్యోగం పెట్టిస్తానని, డబుల్ బెడ్రూమ్ ఇండ్లు ఇప్పిస్తానని, గురుకుల పాఠశాలలు, జూనియర్ కాలేజీల్లో పనిచేస్తున్న వారిని బదిలీ చేయిస్తానని చెప్తూ ఈ ముఠా 1.29 కోట్ల మేర మోసాలకు పాల్పడినట్టు ఎస్‌వోటీ పోలీసుల విచారణలో తేలింది. రాష్ట్ర ప్రభుత్వంలో పెద్దలకు సన్నిహితుడైన ఒక వ్యక్తి పేరును,* > 5వ పేజీలో

# మాఫీలో మరో నాటకం



- రుణమాఫీలో ప్రభుత్వం డైవర్షన్ డ్రామా
- సర్వే పేరుతో సర్కారు మరో కొత్త కథ
- రైతుల నుంచి కొత్తగా వివరాల సేకరణ
- ఏ సర్వే ప్రకారం ఇప్పటి వరకు మాఫీ?
- బ్యాంకుల వద్ద ఇప్పటికే రైతుల వివరాలు
- మాఫీని సాగదీసేందుకేననే అనుమానాలు
- 'హైడ్రా'తో ప్రజలను ఏమార్చలేక డ్రామా

హైదరాబాద్, ఆగస్టు 26 (నమస్తే తెలంగాణ): అరకొర రుణమాఫీ చేసిన ప్రభుత్వంపై రైతుల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. దీని నుంచి తప్పించుకునేందుకు, కప్పిపుచ్చేందుకు ప్రభుత్వం తెలివిగా డైవర్షన్ పాలి'ట్రిక్స్'ను ప్రయోగిస్తున్నది. ఇందులో భాగంగానే నిన్న మొన్నటి వరకు అక్రమ నిర్మాణాల కూల్చివేత అంటూ 'హైడ్రా' పేరుతో పెద్ద డ్రామానే రక్తికట్టించింది. ఈ నాటకాన్ని ప్రజలు నమ్మలేదు. దీంతో మరో కొత్త నాటకానికి ప్రభుత్వం తెరలేపింది. రుణమాఫీ కాని రైతులకు కుటుంబ నిర్ధారణ కోసం ప్రత్యేక సర్వే పేరుతో మరో డ్రామాను మొదలుపెట్టింది. ప్రత్యేక యాప్‌తో మంగళవారం నుంచి సర్వే చేస్తున్నది. ఈ నేపథ్యంలో ఈ > 6వ పేజీలో

# పొంగులేటి కంపెనీకి 4,495 కోట్ల పనులు

### ఎగ్జింబ్యాంకుపై సోషల్ మీడియాలో చర్చ

### బ్యాంకు పూర్వాపరాలపై నెటిజన్ల ఆరా

హైదరాబాద్, ఆగస్టు 26 (నమస్తే తెలంగాణ): మంత్రి పొంగులేటికి చెందిన రాఘువ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం రూ.4,495 కోట్ల పనులు దక్కించుకున్నది. ఇందులో ఏపీఎస్పీడీసీఎల్ కింద రూ.2,451 కోట్ల పనులు దక్కించుకోగా, ఏపీఈపీడీసీఎల్ నుంచి 2,043 కోట్ల పనులు చేపట్టింది. ఎస్పీడీసీఎల్ తరపున నెల్లూరు, తిరుపతిలో, ఈపీడీసీఎల్ తరపున శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నంతోపాటు మరో ఐదు జిల్లాల్లో కేబుల్ పనులు చేయాల్సి ఉన్నది. ఈ పనులకు సంబంధించి రెండు సంస్థల నుంచి మొత్తం రూ.217.71 కోట్ల మేర అడ్వాన్స్‌లు తీసుకున్నట్టు తెలిసింది. దీనికితోడు ఇప్పటి వరకు ఏపీఎస్పీడీసీఎల్ నుంచి > 5వ పేజీలో

# ఆర్టీసీలో జంగ్ సైరన్

- నేడు నల్లబ్యాడ్జీలతో రాష్ట్రవ్యాప్త నిరసన
- పాల్గొననున్న 35 వేల మంది కార్మికులు
- హామీలు అమలు చేయాలని డిమాండ్

హైదరాబాద్, ఆగస్టు 26 (నమస్తే తెలంగాణ) : ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలుచేయాలని ఆర్టీసీ కార్మికులు జంగ్ సైరన్ మోగించారు. మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపేందుకు సిద్ధమయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా 95 డిపోల పరిధిలో దాదాపు 35వేల మంది కార్మికులు కార్యక్రమంలో పాల్గొననున్నట్టు ఆర్టీసీ జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న, వైస్ చైర్మన్ థామస్‌రెడ్డి, కన్వీనర్ మౌలానా, కో కన్వీనర్ యాదయ్య వెల్లడించారు. ఆర్టీసీ జేఏసీ పిలుపుమేరకు ఎంజీబీఎస్ గౌలిగూడ బస్‌స్టేషన్‌లో ఉదయం 7 నుంచి 9గంటల వరకు, 10 నుంచి 11:30 గంటల వరకు తార్నాక దవాఖానలో, మధ్యాహ్నం 12 నుంచి 2 గంటల వరకు సికింద్రాబాద్ > 10వ పేజీలో


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN

Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
| --- | --- | --- |
| ₹ 64 | 109 | 190 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 131 | 216 |

Conditions Apply

Issued in the interest of consumers